తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, అక్టోబర్ 29, 2025 | సంపుటి-1 సంచిక-316 పేజీలు-10
The Largest Readers Local Digital Daily





# మాజీమంత్రి హరీష్ రావుకు పితృ వియోగం

3-4

## ప్రముఖుల సంతాపం, ప్రగాఢ సానుభూతి

- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం
- కేటీఆర్, పార్టీ మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల నివాళి
- పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, నేతలు

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు పితృ వియోగం కలిగింది. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం తెల్లవారుజామున మరణించారు. ఆయన పార్థివ దేహం సందర్శనార్థం హైదరాబాద్ లోని హరీష్ రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో ఉంచారు. సత్యనారాయణ అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. పార్థివ దేహాన్ని సందర్శనార్థం కోకాపేట్‌లోని హరీష్ రావు నివాసంలో ఉంచారు.

**ప్రముఖుల సంతాపం..**

మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ తీవ్ర సంతాపం తెలియజేశారు. అలాగే కెసిఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హరీష్ రావు ఇంటికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# వెస్లీ మాజీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపు !

- స్పందించిన సీఎస్ఐ డయాసిస్
- జూలైలో 20 మందికి, తాజాగా మరో మహిళకు చెక్కుల పంపిణీ

సిరి ఎఫెక్ట్

2


ఇటీవల పాత గ్రాట్యుటీనే పొందిన మాజీ ఉద్యోగులతో సంస్థ సిబ్బంది..(ఫైల్)

ఇదేం దోపిడీ..!

వెస్లీ విద్యాసంస్థల మాయాజాలం

- ఖర్చుల పేరుతో శ్రమదోపిడీ
- మిగులు ఆదాయం ఉన్నా..చెల్లింపులు సున్నా
- అధికారిక ఆడిట్ వివరాలు గోప్యం ?
- గ్రాట్యుటీ చెల్లింపులో అన్యాయం
- ఇటీవల కొందరికి 20 ఏళ్ళ నాటి గ్రాట్యుటీనే చెల్లింపు
- వృద్ధాప్యంలో ఉపయోగపడని కష్టార్జితం

మెదక్ సీఎస్ఐ డయాసిస్ పరిధిలోని వెస్లీ విద్యాసంస్థల అరాచకాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి...వెస్లీ సంస్థల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన గ్రాట్యుటీ చెల్లింపులో చేస్తున్న అన్యాయాన్ని సిరి దినపత్రిక పలు కథనాలను ప్రచురించింది. చివరికి కోర్టు ఆర్డరు వచ్చినా కూడా యాజమాన్యం తీరులో మార్పు రావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..మరోవైపు నష్టాల పేరు చెబుతూ ఉద్యోగుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న యాజమాన్యం అసలు గుట్టు బట్టబయలైంది...కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ ఉద్యోగుల కష్టానికి చెల్లించాల్సిన గ్రాట్యుటీని ఇవ్వకుండా సతాయింపులకు గురి చేస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు..

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) పూర్తివార్త 2వ పేజీలో

చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) ఆధ్వర్యంలో నడిచే వెస్లీ విద్యా సంస్థల్లో పనిచేసిన ఉద్యోగుల గ్రాట్యుటీని కొంతమందికి ఎట్టకేలకు చెల్లింపులు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 31 వెస్లీ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో సుమారుగా 300-400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వెస్లీ విద్యాసంస్థల్లో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ చెల్లించక పోవడంతో ఈ విషయాన్ని సిరి దినపత్రిక మార్చి 10న, ఏప్రిల్ 9న వరుస కథనాలను ప్రచురించడంతో సీఎస్ఐ డయాసిస్ ఎట్టకేలకు స్పందించింది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# జిన్నారం సీఐ నయీమొద్దీన్ బదిలీ !

- బదిలీ వెనుక రాజకీయ కోణం ?
- పంతం నెగ్గించుకున్న కాంగ్రెస్ నేతలు
- జిన్నారం సర్కిల్‌లో జోరుగా ప్రచారం

2




# పసి ప్రాణం ఖరీదు @ ఐదు లక్షలు

5

- అనుమతి లేకుండా ఇష్టానుసారంగా ఆపరేషన్లు
- పేటలో ఆ నాలుగు ఆస్పత్రుల్లో ఆడిందే ఆట పాడింది పాట
- అధికారులకు మామూళ్లు
- గాలిలో జనాల ప్రాణాలు
- పెద్ద శంకరం పేట, సిరి న్యూస్ కో ఆర్డినేటర్ ఉమ్మడి మెదక్ జిల్లా



# జిల్లాలో 8,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- రానున్న మూడు రోజులు తుఫాను ప్రభావం
- రైతులు కోతలు వాయిదా వేయండి
- అన్ని సౌకర్యాలు కల్పించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వివరాలు 7లో

